వందశాతం ప్రక్షాళన జరగాల్సిందే

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
గురువారం 3, ఏప్రిల్ 2025 8 పేజీలు



- ఏ స్థాయిలోనూ మినహాయింపు లేవు
- ప్రతి సేవపై భక్తుల ఫీడ్ బ్యాక్.. త్వరలో వాట్సాప్ సేవలు
- టీటీడీ అధికారులతో సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో సీఎం చంద్రబాబు

2 లో

సీసీ రోడ్లు బిల్లుల చెల్లింపులు ఎప్పుడో..?!

- జిల్లాలో 36 కోట్లు పెండింగ్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: కూటమి ప్రభుత్వం వచ్చాక సిసి రోడ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ క్రమంలో 2024-25 వ ఆర్థిక సంవత్సరం లో ఉపాధి హామీ పథకం నిధులతో చిత్తూరు జిల్లాలో 1477 పనులు మంజూరు కాగా 1323పనులు

2 లో

జాతీయ రహదారుల విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయండి

కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: మల్లవరం, నాయుడుపేట 4, 6 లైన్లు జాతీయ రహదారుల విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ నందు మల్లవరం - నాయుడుపేట జాతీయ రహదారుల రోడ్ల విస్తరణ పనులపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, వర్చువల్గా నేషనల్

2 లో

లక్ష్యాలను పూర్తి చేయండి

- జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలి
- వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లాలోని వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్థక, మత్స్య శాఖ వంటి రంగాలలో జిల్లాను ఉన్నత స్థానంలో నిలిపేందుకు సంబందిత శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం తిరుపతి కలెక్టరేట్లోని సమావేశ మందిరము నందు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి వ్యవసాయ అనుబంధ శాఖల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను అంది పుచ్చుకొని నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసి రాష్ట్రంలో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభించేలా ప్రగతిపథంలో నిలపాలన్నారు. 30 రకాల విత్తనాలను కలిపి ఎకరాకు 10 కిలోల చొప్పున తయారు చేసిన ప్రీ - మాన్సూన్ డ్రై సోయింగ్ విత్తనాలు భూమిలో చల్లితే నేల సారవంతమై ఎరువు వాడకం తగ్గి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. చీడపీడలు ఉధృతి తగ్గి నీటి నిల్వ శాతం పెంచుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులందరూ ఈ " ప్రీ - మాన్సూన్ డ్రై సోయింగ్" (పీఎం డిఎస్) వేసి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. 2025-26 సంవత్సరానికి సుమారుగా 40 వేల ఎకరాలలో విత్తనాలను పంపిణీ చేసి నాటించాలని తెలిపారు. లోతు జలాలలో వేటాడే సముద్రపు రొయ్యల ఉత్పత్తులను

2 లో

ఉపాధి హామీ పనులు వేగవంతం కావాలి

- భూగర్భ జలాల సంరక్షణ కు ప్రాధాన్యత ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద మంజూరు అయిన పనుల పురోగతి లో ఏపీడీలు, ఏపీఓ లు పూర్తి స్థాయిలో నిమగ్నమై పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనుల పురోగతిపై ఏపీఓలు, ఏపీడిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ప్రధానంగా భూగర్భ జలాల పెంపు నకు చేపట్టిన ఫారం ఫాండ్ నిర్మాణంపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలని తెలిపారు రైతులకు వీటి నిర్మాణంపై అవగాహన పెంచాలని ఆదేశించారు. ప్రతి మండలంలో మోడల్ ఫారం ఫండ్ నిర్మాణం చేపట్టాలన్నారు. తద్వారా రైతులకు పూర్తిగా అవగాహన కల్పించేందుకు

2 లో

అపాచీ పరిశ్రమ మహిళలకు ఓ వరం

- నెలవల విజయ్ శ్రీ

విశాలాంధ్ర-తడ: మండల పరిధిలోని అపాచీ పరిశ్రమను బుధవారం సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ పరిశీలించారు. అపాచీ పరిశ్రమలోని పలు సెక్షన్ లను పరిశీలించిన ఎమ్మెల్యే విజయశ్రీ అపాచీ పరిశ్రమ మన సూళ్లూరుపేట నియోజకవర్గంలో స్థాపించడం మహిళ లకు ఓ వరం లాంటిదని ఈ పరిశ్రమలో

8 లో

పర్యాటక రంగానికి మాస్టర్ ప్లాన్

- కళ్యాణి డ్యాం అభివృద్ధికి ప్రణాళికలు
- త్వరలో చంద్రగిరి కోటకు లైట్ షో
- ప్లాస్టిక్ నివారణ దిశగా చర్యలు
- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి పర్యాటక ప్రాంత మాస్టర్ ప్లాన్, కళ్యాణి డ్యాం నందు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు ప్రణాళి కలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం తిరుపతి కల్లెక్టరే ట్లోని సమావేశ మందిరం

2 లో

సూర్యప్రభ వాహనంపై శ్రీ కోదండరాముడి కటాక్షం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి శ్రీ కోదండ రామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు బుధవారం ఉదయం 8 గంటలకు స్వామి వారు సూర్యప్రభ వాహనంపై దేదీప్యమానంగా ప్రకాశించారు. ఆలయ

8 లో

లక్ష్యాలను పూర్తి చేయండి

మొదటి పేజీ తరువాయి పెంచడం కోసం పడవలను సబ్సిడీ మీద పంపిణీ చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సముద్రపు నాచు ఉత్పత్తి పెంచే దిశగా రైతులకు సబ్సిడీ మీద అవ గాహన కల్పించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద రొయ్యల చెరువు వద్ద కాలువలు, వ్యర్థ జాలాల కాలువల పూడికతీత అప్రోచ్ రోడ్ తదితర పనులను పూర్తి చేసేలా చూడాలని తెలిపారు. రొయ్యల చెరువుల కట్టల పునరుద్దరణ మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, చెరువుల లోతు తదితర పనులను కూడా ఉపాది హామీ పథకం క్రింద పనులు పూర్తి కావాలని తెలిపారు. జోన్ తో సంబంధం లేకుండా ఆక్వా రైతులకు యూనిట్కి 1.50/- విద్యుత్ ని రాయితీతో అందించేలా చూడాలన్నారు. జిల్లాలో చేప ల వేట నిషేధ సమయంలో చెల్లించే మత్స్యకార భరోసాను ప్రభుత్వం నుండి అందే మార్గ నిర్దేశాల మేరకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా ఒక్క మామిడి పంటలే కాకుండా కొత్తగా ఇతర పంటలను వేసేందుకు రైతులకు అవగాహన కల్పించుటలో కృషి చేయాలన్నారు. ఇతర పంటలు డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, వంటి పంటలకు అనుకూల పరిస్థితులు కల్పించి జిల్లాలో ఔత్సాహిక రైతు లు సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి జిల్లాలో 10వేల ఎకరాలను సాగుకు యోగ్యమై సాగులోలేనటువంటి భూములను గుర్తించి బ హువార్షిక పశుగ్రాసాలు (ఎంజి ఎన్ఆర్ఈజీఎస్) పథకం ద్వారా సాగులోకి తీసుకొచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పాడి పశువుల కొనుగోలు కోసం రుణ సహాయం కోసం ఎదురుచూసే రైతులను గుర్తించి ఎల్డిఎం, డిఆర్డిఏ పిడి, సమన్వయము చేసుకొని రుణాలను మంజూరు చేయుటకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ప్రక్షాళన జరగాల్సిందే

మొదటి పేజీ తరువాయి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు ఈవో జె శ్యామల రావు అదనపు ఈవో వెంకయ్య చౌదరికి పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. తిరుమలలో భక్తుల దర్శనం వసతితో పాటుగా సేవల విషయంలో మెరుగైన నిర్ణయాలు ఉండాలని నిర్దేశించారు ప్రధానంగా వృద్దులు వికలాంగుల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు శ్రీవారి ప్రసాదం విషయంలో ఎలాంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం నిర్దేశించారు సాంకేత కథను వినియోగించి భక్తులకు సేవలను మరింత పకడ్బందీగా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించిన చంద్రబాబు అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం గురించి కీలక నిర్ణయం తీసుకున్నారు టీటీడీపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత తొమ్మిది నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్ ఇచ్చింది పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్తులో చేపట్టే చర్యలపై సీఎం సమీక్షించారు టీటీడీ దర్శనాలు వసతితోపాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాల పైన చర్చించారు శ్రీవారి బ్రహ్మోత్సవాలు రథసప్తమి వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమయాలతో పాటు సాధారణ రోజులతో పాటు భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు వారి అభిప్రాయాలపై సమీక్ష చేపట్టారు శ్రీవారి లడ్డు ప్రసాదం అన్న ప్రసాదంలో తీసుకొచ్చిన మార్పులపై అధికారులు నివేదిక ఇచ్చారు గ్యాలరీలో సౌకర్యాల పెంపు మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాడ వీధులలో ఏర్పాట్లును అధికారులు వివరించారు అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం శ్రీ పద్మావతి అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక అమరావతి లోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలు చర్చించారు తిరుమల ప్రతిష్ట పెంచడం తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం సులభమైన సౌకర్యవంతమైన సేవలకు సంబంధించిన వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు రాష్ట్రం వెలుపల నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిపై అధికారులు సీఎం చంద్రబాబుకు నివేదిక ఇచ్చారు టీటీడీ నుంచి 15 రకాల సేవలు వాట్సాప్ లో అందిస్తామని అధికారులు చెప్పగా వెంటనే వాట్సాప్ సేవలు ప్రారంభం కావాలని సీఎం సూచించారు ప్రతి సేవకు ఆధార్ సెల్ ఫోన్ నెంబర్ను లింక్ చేయడం ద్వారా ఎక్కడ అక్రమాలు జరగకుండా ఉండడానికి అవకాశం ఉంటుందని సీఎం చెప్పారు మరో వైపు పారిశుద్ధ్య నిర్వహణపైన దృష్టి పెట్టాలని సీఎం అన్నారు తిరుమలలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలన్నారు టీటీడీ పరిధి మొత్తం 2,675 హెక్టార్లలో విస్తరించి ఉండగా ఇందులో ప్రస్తుతం 68,14 శాతం పచ్చదనం ఉంది దీనిని 80 శాతానికి తీసుకు వెళ్ళాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు ఈ సమీక్షలో మంత్రి ఆనం నారాయణరెడ్డి టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు ఈవోజె శ్యామల రావు అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి జేఈవో వీరబ్రహ్మం చీఫ్ విజిలెన్స్ అధికారి తిరుపతి ఎస్పీ హర్షవర్ధన రాజు టిటిడి అధికారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు బిల్లుల చెల్లింపులు ఎప్పుడో..?!

మొదటి పేజీ తరువాయి ప్రారంభించారు. ఈ క్రమంలో 1208 పనులు మాత్రమే పూర్తయ్యాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి.ఈ నేపధ్యంలో పనులు పూర్తయిన కొన్ని సిసి రోడ్లకు డిసెంబర్ 2024 నుంచి బిల్లులు చెల్లింపులు జరగలేదని గుత్తేదారులు ఎదురుచూస్తున్నారు.ఈ క్రమంలో సుమారు 36 కోట్లు సిసి రోడ్లు కు ప్రభుత్వం చెల్లించాల్సివుంది. పనులు దక్కించుకుని రోడ్డు నిర్మాణాలు పూర్తి చేసిన గుత్తేదారులు బిల్లులు చెల్లించాలని కోరుతున్న పరిస్థితి.ఇదే విషయమై డ్వామా పీడీ రవికుమార్ వివరణ కోరగా ఉపాధి పథకం ద్వారా నిర్మించిన సిసి రోడ్ల బిల్లుల చెల్లింపులు ఆలస్యమైంది వాస్తవమే.అయితే ఏప్రిల్ మొదటి వారం లేదా రెండో వారం లోపు చెల్లింపులు జరిగే అవకాశం వుందని వివరించారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ఆర్థికంగా నిలదుక్కుకొని నెలకొని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుటకు పొదుపు తోనే సాధ్యమవుతూ జీవనోపాధికి అవకాశాలు కల్పిస్తుందని ఏపిఎం మునెయ్య వివరించారు. మండల కేంద్రంలో వెలుగు సమైక్య కార్యాలయం నందు మహిళలకు జరుగుతున్న జీవనోపాదుల శిక్షణ కార్యక్రమంలో బుధవారం మహిళకు పారిశ్రామిక వేత్తలు గట్ ఎదగాలని అంశంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. పొదుపు సంఘాల ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరం లో మహిళా సంఘాలు వార్షిక ఋణ మరియు జీవనోపాధుల ప్రణాళిక తయారు చేయడం పై రెండవ - మూడవ బ్యాచ్ శిక్షణా కార్యక్రమం పనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపియం మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన ఒక కుటుంబం ఒక జీవనోపాధి లక్ష్యానికి అనుగు ణంగా ప్రతి కుటుంబంలో వారు తీసుకొనే ఋణాలు వివిధ జీవనోపాదులు చేపట్టి వ్యాపారవేత్తగా ఆ కుటుంబంలో అదనపు ఆదాయం సంపాదించడమే కాకుండా ప్రభు త్వం అందిస్తున్న పథకాలు కూడా ఉపయోగించుకొని పారిశ్రామిక వేత్తలుగా తయారై మీతో పాటు అనేక మందికి ఉపాధి కల్పించాలని మీరు తయారు చేసే ఉత్పత్తులు అన్ లైన్ లో పెట్టి, దేశం మొత్తం మీ వ్యాపారం విస్తరించాలని తెలియ చేశారు, గ్రామ సంఘం అసిస్టెంట్ లతో పాటు స్వయం సహాయక సంఘాలు లోని 10వ తరగతి ఆ పైన చదువుకొన్న ఆసక్తి గల మహిళలను 5 నుండి 6 సంఘాలకు ఒకరు చొప్పున గుర్తించి వారికి ఈ ప్రణాళిక తయారు చేయడం పై శిక్షణ ఇవ్వడం జరుగుతుం దన్నారు.వీరు శిక్షణ అనంతరం గ్రామ సంఘం ప్రత్యేక సమావేశం నిర్వహించి తదుపరి సంఘం వారీగా సమావేశం ఏర్పాటు చేసి వారి ప్రణాళిక ను అన్ లైన్ యాప్ నందు నమోదు చేయడం జర్పుతుందన్నారు, ఇందులో ముఖ్యంగా ప్రతి సభ్యురాలు 2025-26 సం.లో సి.ఐ.ఎఫ్ బ్యాంక్ లోన్, స్త్రీ నిధి, ఉన్నతి తో, పాటు పి.ఎం.ఈ.జి.పి, పి.ఎంఎఫ్.ఎం.ఈ, పి.ఎం.ఎం.ఎస్.వై, ఇతర కార్పొరేషన్ ఋణాలు, వ్యక్తిగత ఋణాలు ఏది ఏ నెలలో అవసరం, ఏ కార్యక్రమం చేపట్టబోతారు, ఏ లోన్స్ కి అర్హత ఉంది, ఎంత మొత్తం అవసరం ఉంది అనేది ప్రతి సభ్యురాలు తో చర్చించి ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని తెలియ జేయడం జరిగింది. దీనితో పాటు ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం కింద ఇంటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకొనుటకు ఆసక్తి గలవారినీ గుర్తించాలన్నారు. అదేవిధంగా సంఘాలు బలోపేతం కావడానికి, దుర్వినియోగం అంతమొందించడానికి సంఘాలు సమావేశాలు 100 శాతం సక్రమంగా నిర్వహించడానికి వారి మీటింగు కూడా జియో పెన్సింగ్ చేసి ఆన్లైన్ అనుసంధానం చేయడంతో పాటు మీటింగ్ లోనే 100 శాతం పుస్తక నిర్వహణ చేపడతామని తెలియ జేశారు.అనంతరం హాజరైన ఎన్యూమరేటర్లు టీమ్ లుగా ఏర్పడి బుచ్చినాయుడు కండ్రిగ 2 గ్రామ సంఘం లోని రెండు సంఘాలు సభ్యులతో నేరుగా మాట్లాడి ట్రైనింగ్ యాప్ నందు వార్షిక ఋణ మరియు జీవనోపాధుల ప్రణాళిక నమోదు చేయడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమం లో సీసీ లు వెంకటరత్నం, వీరజిన్నప్ప, అకౌంటెంట్ హిమగిరిజ, మండల సమాఖ్య లీడర్లు, గ్రామ సంఘం అసిస్టెంట్ లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

"ప్రపంచ ఆటిజం దినోత్సవం"

విశాలాంధ్ర బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల యందు గల భవిత సెంటర్ లో విద్యార్థులకు ఆటిజం గురించి బోధించడం జరిగినది.ఈరోజు ప్రపంచ ఆటిజం దినోత్సవం కావడం మూలాన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐఇఆర్పి నిర్మల తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు బోధిస్తూ ప్రాథమిక స్థాయి విద్యార్థులలో 20 రకాల మానసిక రుగ్మతలు ఉంటాయని వాటిలో ఒకటైను గుర్తించాలన్నారు. ఆటిజం ఉన్న పిల్లలు మానసిక రుగ్మత వలన చదువులో వెనుకబడి ఉంటారని, వారిని గుర్తించి సరైన విధంగా బోధించినట్లయితే అందరూ విద్యార్థుల వలె వీరు కూడా భవిష్యత్తులో ప్రగతి పథంలో నడుస్తారని తెలియజేశారు. ఆటిజం ఉన్న పిల్లలను గుర్తించడం ఎలా అంటే ఈ వైకల్యం కలిగిన పిల్లలు ఐ టు ఐ కాంటాక్ట్ ను కలిగి ఉండరని, ఒక్కరు గా ఉండడానికి ఇష్టపడతారు, చేసిన పనేని మరలా మరలా చేస్తూ ఉంటారని, ఉపాధ్యాయులు పాఠం చెప్పేటప్పుడు వారు వేరే విషయాల గురించి ఆలోచిస్తుంటారని, బోధించిన తర్వాత బోధన గురించి తమలో తామే చెప్పుకుంటూ ఉంటారు, ఒక రంగును చూస్తే అదే రంగును మరలా మరలా ఇష్టపడతారని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఇటువంటి విద్యార్థులను గుర్తించి వారిని వారి ఐ కాంటాక్ట్ ను మన ఐ కాంటాక్ట్ తో కలిపి వారికి విద్యను బోధిస్తే ప్రవర్తనలో మార్పు వస్తుందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చైతన్యతో పాటు సిఆర్పి రామచంద్ర, ఉపాధ్యాయులు సరిత, చంద్ర ప్రకాష్, ప్రవీణ, చిట్టెమ్మ, గోవిందస్వామి, మీనా లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు వేగవంతం కావాలి

మొదటి పేజీ తరువాయి

ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు ఫారం ఫాండ్ నిర్మాణాలను నాణ్యత తో చేపట్టాలని మేట్స్,టెక్నికల్ అసిస్టెంట్లు, ఇతర సంబంధిత అధికారులందరూ సమన్వయం తో పనిచేసి రైతులకు ఉపయోగపడేలా ఫారం ఫాంట్ లోను పెద్ద ఎత్తున నిర్మాణాలు జరగాలన్నారు.తద్వారా భూగర్భ జలాల పెంపు నకు ఎక్కువ అవకాశా లు ఉంటాయన్నారు.ఈ లక్ష్యాన్ని పూర్తి చేసేం దుకు గ్రామ సభల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అందుకు అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి రవికుమార్, ఏపీడీలు పాల్గొన్నారు.

జాతీయ రహదారుల విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయండి

మొదటి పేజీ తరువాయి

హైవే చెన్నై పిడి రవీంద్రరావుతో కలిసి సమీక్షిస్తూ మల్లవరం నాయుడుపేట జాతీయ రహదారుల 4, 6 లైన్లు విస్తరణ కారణంగా క్రాస్ చేసే చెరువుల వద్ద సప్లై చానల్స్ వద్ద, రోడ్ల విస్తరణ పనులుకు సంబందించి ఇరిగేషన్ శాఖ అధికారులను సంప్రదించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈ వెంకటేశ్వర ప్రసాద్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక రంగానికి మాస్టర్ ప్లాన్

మొదటి పేజీ తరువాయి

నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్తో కలిసి జిల్లా టూరిజం కౌన్సిల్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం, తిరుపతి టూరిజం మాస్టర్ ప్లాన్ తయారీ కోసం వివిధ శాఖల నుండి సమాచార సేకరణ తర్వాత ప్రణాళిక బద్ధంగా మాస్టర్ ప్లాన్ త్వరగతిన తయారు చేయాలని తెలిపారు. పలు పర్యాటక ప్రదేశాలలో రోడ్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు, మొదలగు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కల్యాణి డ్యాం పర్యాటక అభివృద్ధి కోసం జాయింట్ సర్వే చేసి అటవీ, ఇరిగేషన్, రెవెన్యూ, పర్యాటక శాఖ సమన్వయంతో మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని తెలిపారు. చంద్రగిరి కోట నందు లైట్ షో వీలైనంత త్వరగా ప్రారంభించాలని అన్నారు. పర్యాటక ప్రదేశాలలో విడతల వారీగా ప్లాస్టిక్ నివారణ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ టూరిజం రమణ ప్రసాద్, డిటిసిఓ జనార్ధన్ రెడ్డి, సంబందిత శాఖాధికారులు పాల్గొన్నారు.

జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఉమాపతి నాయుడు

విశాలాంధ్ర - పలమనేరు: చిత్తూరు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి వెంటనే కరువు నివారణ చర్యలు చేపట్టాలని రైతు సంఘంజిల్లా అధ్యక్షులు ఉమాపతి నాయుడు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలోని తీవ్రమైన ఎండలకు తాగునీటి సమస్య, లోటు వర్షపాతం, భూగర్భ జలాలు ఇంకి పోవడం, పశువులకు గ్రాసం లేక పశు వులను కబేలాలకు తరలించడం, పంట దిగుబడి తగ్గిపోవడం, పంటలకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని వాపోయారు . కరువుతో అతలాకుతలమైన రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.రైతులకు రుణ సదుపాయం పొందేందుకు సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా జిల్లా గెజిట్లో నిర్దిష్టంగా జిల్లాను కరువు జిల్లాగా నోటిఫై చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.అలాంటి చిత్తూరు జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడం చాలా దురదృష్టమైన విషయం అని వాపోయారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కరువు ప్రాంతంగా ప్రకటించి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.

అన్ని రంగాలలో మహిళలు ముందుండాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం: అన్ని రంగాలలోనూ మహిళలు జీడి నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ అన్నారు. కార్వేటినగరంలో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం ఉచితంగా టైలరింగ్ మిషన్లను అందించడం ఓ వరమన్నారు. ఈ శిక్షణను 45 రోజులపాటు శిక్షణ పొందిన వారికి మిషన్లు ఉచితంగా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలందరూ ఆర్థికంగా ఎదగాలంటే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. ఎమ్మెల్యేను సత్కరించిన ఎంపీడీవో ఎంపీడీవో కార్యాలయంలో విచ్చేసిన సందర్భంగా ఎంపీడీవో టీ చంద్రమౌళి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ను ఘనంగా సత్కరించారు. మహిళలచే ఎమ్మెల్యేకి పూల వర్షంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం కవిత, ఈవో పి ఆర్ డి నాగరత్నమ్మ, టిడిపి నాయకులు చంగల్రాయ్ యాదవ్, జనార్దన్ రాజు, నాగేశ్వర రాజు, రవి యాదవ్, సోమశేఖర్ యాదవ్, ధనంజయరాజు, శ్రీనివాసులు, అమ్ములు హేమంత్ రెడ్డి, టైలర్ టీచర్లు రాధా, విమల, 65 మంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘానికి టిడిపి సంఘీభావం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవానికి బుధవారం మండలం లోని గ్రామీణ ప్రాంతంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు బెజవాడలో జరుగుతున్న ప్రమాణ స్వీకారోత్సవానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా భాస్కర యాదవ్ మాట్లాడుతూ యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా తిరుపతి జిల్లా నుంచి ఎంపిక చేయడం హర్షదాయకమన్నారు, తెలుగుదేశం పార్టీలో బీసీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సముచిత స్థానం కల్పించడం సంతోషదాయకమన్నారు. నరసింహ యాదవ్ అనేకమైన పదవులు మరెన్నో అలంకరించి ఉన్నత స్థాయికి వెళ్లాలని బెజవాడ దుర్గమ్మను దర్శించుకుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఎం సుధాకర్నాయుడు , సత్యవేడు నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఎడాం వెంకటాచలం, కోట బాబు, వెంకటేష్, ధనయ్య, వీర రాఘవులు, శేషయ్య, భద్ర, చింతపూడి భూపయ్య , తదితర నాయకులు పాల్గొన్నారు

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం: పుత్తూరు మండలం ఈసలాపురం రాచపాల్యం గ్రామం కీ.శే. డాక్టర్ గోపాల రాజు రంగమ్మ కుమారుడు కె ఎస్ శ్రీనివాసరాజు రిటైర్డ్ ఐఏఎస్, ప్రస్తుత తెలంగాణ గవర్నమెంట్ అడ్వైజర్ గా ఉంటున్న శ్రీనివాసరాజు 60వ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడే కేక్ ను కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ గోపి, రాజ్ పర్యవేక్షకులు ప్రకాష్ వృద్ధులు పాల్గొన్నారు.

22వ రోజుకు చేరిన నిరాహార దీక్ష

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, నాయకత్వం లో ఇంటి స్థలాల పోరాట రిలే నిరాహార దీక్ష 22వ రోజుకు చేరుకుంది. గ్రామంలో ఉమ్మడి కుటుంబాలతో జీవితాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. వేరు కాపురం తో ఉండాలంటే ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు, కణమనంబేడు రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ లో 252, 253, 254 ఉన్న భూమి ఆక్రమణకు గురైంది. గ్రామంలో ఉన్న నిరుపేదలకు అర్హులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గత నాలుగు నెలలుగా సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్య వైఖరితో రిలే నిరాహార దీక్షతో సాధించడానికి సమయం ఇదేనన్నారు. ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు దీక్ష కొనసాగిస్తామన్నారు. అధికారుల స్పందించి ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ సభ్యులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానం

తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు నాయుడు

విశాలాంధ్ర-గంగవరం: మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానమని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి.తులసినాథం నాయుడు అన్నారు. బుధవారం అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని పిల్లలకు వివిధ రకాల పుస్తకాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలను చదవటం ఒక వ్యసనంగా మార్చుకోవాలన్నారు. పుస్తకాలు చదవడం వల్ల వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందన్నారు. సెల్ ఫోనుకు బదులుగా పుస్తకాలతో కాలక్షేపం చేస్తే మంచి విలువలు అలవడుతాయని పేర్కొన్నారు.

104 సంచార వైద్య శిబిరం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల ధర్మపురి పంచాయతీలో బుధవారం డాక్టర్ విజయ్ చందర్ చే వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి పరీక్షలు జరిపి మందులు ఇవ్వడం జరిగినది. గర్భవతులకు బాలింతలకు తగిన సలహాలు సూచనలు చేశారు. రక్తహీనత నివారణ కొరకు మందులను ఇచ్చి పోషకాహార ప్రాముఖ్యత గురించి ఆరోగ్య విద్యలో ఉన్నటువంటి విషయాలను బోధించారు.అంగన్వాడి సెంటర్ను సందర్శించి పిల్లలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంగన్వాడీ కార్యకర్తలతో చర్చించారు. అనంతరం స్కూలును సందర్శించి, హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి గారిచే స్కూలు పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, వేసవిలో వడదెబ్బ నివారణ కొరకు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో ఎటువంటి ఆహారం తీసుకోవాలో ఎటువంటి దుస్తులను ధరించాలో అనే విషయాలపై తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు అంగన్వాడి కార్యకర్తలు మరియు సిబ్బంది స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే థామస్‌చే సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-కార్వేటినగరం: జీడి నెల్లూరు ఎమ్మెల్యే, విప్ డాక్టర్ వి ఎం థామస్ చేతుల మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి బుధవారం కొల్లాగుంట గ్రామంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు చేనేత కార్మికుల కోసం నెలకు 200 యూనిట్లు వరకు ప్రభుత్వం ఉచిత విద్యుత్తును మంజూరు చేయడంపై ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. నియోజకవర్గంలో చేనేత కార్మికులు దాదాపుగా 500 మంది కి లబ్ధి చేకూరుస్తుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చంద్రబాబు నాయుడు ని మరో 20 సంవత్సరాలు దాకా సీఎం గా ఉండటానికి ప్రజలు నిర్ణయించా రని అన్నారు . రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ఒక్కడే సరైన నాయకుడు అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ను అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. మా అన్న రాజా అసలైన టిడిపి నాయకుడని ఎమ్మెల్యే థామస్ అన్నారు. నాతో ఉంటూ తొట్టి గ్యాంగ్ పగలు ఎల్లో, రాత్రి పచ్చ పార్టీలతో తిరిగేవారు ఎవరు నాకు తెలిసిపోయింది నీ, అలాంటి వారిపై ఇకపై వారి ఆటలు సాగనివ్వనని హెచ్చరించారు. కొల్లగుంట గ్రామాన్ని దత్తతకు గ్రామాన్ని అన్ని విధాల మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కొల్లాగుంట టిడిపి యువ నాయకుడు పవన్ కుమార్ ఎమ్మెల్యేను కోరారు. ఎందుకు స్పందిస్తూ తప్పకుండా కొల్లాగుంటను దత్తతకు తీసుకొని అభివృద్ధి చేసి చూపిస్తానని కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా ఈ నెలలో 15, 16న జరిగే గంగమ్మ జాతరకు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ను యువ నాయకుడు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు నాయకుడు జనార్దన్ రాజు, జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు నాగేశ్వర రాజు, బిసి సంఘ అధ్యక్షులు రవి యాదవ్, ఎం మురళీకృష్ణ, జిల్లా మైనారిటీ కార్యదర్శి సంధాని, యోనా, కేశవులు, సోమేష్, జయచంద్ర, మూర్తి, తులసి రామ్, అజయ్ కుమార్, బాలాజీ, రాష్ట్ర బిజెపి నాయకుడు రాజేంద్రన్, విచ్ చంద్రబాబు, ఏఈ రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల శాంతియుత ర్యాలీ

విశాలాంధ్ర-గూడూరు: పాస్టర్ ప్రవీణ్ మృతి పై విచారణ జరిపి వాస్తవాలు చెప్పాలని సంఘ కాపరి రెవరెండ్ ఎం.ప్రవీణ్ రాజు తదితరులు కోరారు. పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల క్రైస్తవ సంఘాలు సంతాపం తెలుపుతున్నాయి. ఆయన మృతి ఎలా జరిగిందనేది తేల్చాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. ఈ క్రమంలో భాగంగా గూడూరు పట్టణంలో శాంతి ర్యాలీ జరిగింది. సంఘస్తులందరూ స్థానిక లూథరన్ చర్చి ప్రాంగణం నుండి మైథిలి ఆసుపత్రి మీదుగా గడియారం స్థంభం వరకు శాంతియుతంగా తమ నిరసన తెలిపారు. ప్ల కార్డులు, క్యాండిల్స్‌తో ఈ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ కాపరి రెవరెండ్ ఎం.ప్రవీణ్ రాజు తదితరులు మాట్లాడుతూ... పాస్టర్ ప్రవీణ్ మృతి పై అనుమానాలున్నాయన్నారు.ఆయన అనుమానాస్పద మృతిపై వెంటనే విచారణ చేపట్టి వాస్తవాలు తెలియచేయాలని కోరారు.ప్రవీణ్ ఆత్మకు శాంతి చేకూరాలని తామంతా సంతాపం వ్యక్తం చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ శాంతి ర్యాలీలో చైర్మన్ కె.రాజయ్య, ఐసిసి, పీసీసీ సభ్యులు పాల్గొన్నారు.

వల్లివేడులో పశువుల తాగునీటి తొట్లకు భూమి పూజ

విశాలాంధ్ర-వెంకటగిరి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పంచ ప్రాధాన్యత కార్యక్రమంలో భాగంగా పశు సమృద్ధిగా శాఖ వారి సహకారంతో ఉపాధి హామీ పథకంలో భాగంగా వెంకటగిరి మండలంలో మొత్తం 53 పశువుల నీటి తొట్లు మంజూరు కావడం జరిగిన ఇందులో భాగంగా వల్లివేడు పంచాయతీలు మూడు తొట్లను శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణయ్య ఎన్ఆర్ఈజీఏ ఏపీవో ఈసీ మునిశేఖర్, పంచాయతీ సెక్రెటరీ, యూనిట్ ఇంచార్జీ నక్కల వెంకటేశ్వర్లు, మండల తెలుగు రైతు అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు, వల్లివేడు నీటి సంఘం అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి, మహేష్, జమల వెంకటేశ్వర్లు, శ్రీహరి రెడ్డి, జనార్దన్ రెడ్డి, పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామస్తులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.

వితంతువులకు నెల రోజుల్లో పింఛన్ మంజూరు

సిమెంటు రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భర్త కోల్పోయిన వితంతువులకు నెల రోజుల్లోనే పింఛన్ మంజూరుకు శ్రీకారం చుట్టినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గుర్తు చేశారు.బుధవారం ఆయన స్థానిక టిడిపి నేతలతో కలిసి మండల పరిధిలోని దాసుకుప్పం, సత్యవేడు ప్రాంతాల్లో పూర్తయిన పలు సిమెంట్ రోడ్లకు, పశువుల షెడ్లకు ప్రారంభోత్సవం చేశారు.ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సుందర రామిరెడ్డి,మాజీ మండల అధ్యక్షులు పరమశివం, లోకయ్య రెడ్డి, ఎస్పై రామస్వామి,ఎంపీడీవో చంద్రశేఖర్, ఇంచార్జ్ తహసిల్దార్ రాజశేఖర్, ఎంఈఓ రవి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దాసుకుప్పంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలోనే ఏటీఎం తరహాలో రేషన్ కార్డులు ఇస్తుందన్నారు. ఇందుకు సంబంధించిన కసరత్తు పౌర సరఫరాల శాఖ ఇప్పటికే పూర్తిచేసినట్టు ఆయన చెప్పారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో స్మశానానికి రోడ్లు, తాగునీటి వసతిని మెరుగుపరచడం,వాటర్ ట్యాంకులు ఏర్పాటు వంటి వాటిపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అలాగే మేజర్ పంచాయతీల్లో మురుగు కాలువల నిర్మాణాన్ని కూడా చేపట్టే విధంగా ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆయన అధికారులను కోరారు. స్వయం ఉపాధి పథకంలో భాగంగా డ్వాక్రా సంఘాలకు పాడి పశువుల కొనుగోలుకు అవసరమైన రుణాలను ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు.తదనంతరం దాసుకుప్పం ఎస్టీ కాలనీలో 15 లక్షల రూపాయల వయంతో నిర్మించిన ఐదు సిమెంట్ రోడ్లకు,5 లక్షల రూపాయలతో నిర్మించిన స్మశాన రోడ్డుకు ఎమ్మెల్యే ఆదిమూలం పూజలు నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. అలాగే భజనకుడి వీధిలో దాదాపు రెండు లక్షల 30 వేల రూపాయలు వ్యయంతో నిర్మించిన పశువుల షెడ్డును ప్రారంభించారు. అనంతరం సత్యవేడు పట్టణం పోలీస్ క్వార్టర్స్, కోటమిట్ట,జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వినాయక నగర్ తదితర ప్రాంతాల్లో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏఈ ఇబ్రహీం ఖాన్, టిడిపి నాయకులు శశిమోహన్ నాయుడు, మురళి (చికెన్ చిన్న), నారాయణ, శోభ హేమభూషణం, రమణ, ప్రభాకర్ రెడ్డి, జగన్నాథ రెడ్డి, జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్యాటరీ పనిచేయనందునే బస్సు ఆగింది

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రైవేటు పాఠశాల బస్సు బ్యాటరీ సరిగా లేకపోవడంతో నడిరోడ్డులో ఆగినట్లు శ్రీకాళహస్తి ఎంవీఐ దామోదరనాయుడు తెలిపారు. బుధవారం నడిరోడ్డు ప్రైవేటు పాఠశాల బస్సు నడిరోడ్డులో ఆగిందని కథనాలు రావడంతో స్పందించిన ఆయన పాఠశాలను సందర్శించి బస్సు కండీషన్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బస్సులో బ్యాటరీ సరిగా పనిచేయడం లేదని గుర్తించామన్నారు. పాతది కావడంతో బస్సు ట్రబుల్ ఇస్తుందన్నారు. బ్యాటరీ మార్చమని ప్రిన్సిపాల్‌తో ఆదేశించామన్నారు. ఇక వాహనాన్ని ఆర్టీవో కార్యాలయానికి తరలించాలన్నారు. పిల్లలను నడిరోడ్డులో దింపకూడదని డ్రైవర్, సహాయకుని హెచ్చరించామన్నారు.

యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గ్రామీణ క్రీడాకారులను క్రీడలలో ప్రోత్సహించేందుకు భరత్ యువసేన సభ్యుల ద్వారా యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసినట్లు కలవగుంట భరత్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తొట్టంబేడు యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహంగా తొట్టంబేడు యువతకు భరత్ యువసేన సభ్యుల ద్వారా యువతకు క్రికెట్ కిట్లను పంపిణీ చెప్పారు. మండలంలో అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా ఉంటున్న కలవగుంట భరత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్ యువసేన సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు అదనపు సాయం

- మే 31 కల్లా పూర్తి చేయాలి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గృహాలను పనులు పూర్తి చేయించేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది.అదనపు సాయం అందించి పేద కుటుంబాలను ఆదుకోవాలని సంకల్పించింది. వివరాల్లోకి వెళితే.. ప్రధానమంత్రి అవాస యోజన 1.0 పథకం కింద వెదురుకుప్పం మండలంలో 1550 ఇళ్లు మంజూరు కాగా 1104 ఇంటి నిర్మాణాలు పూర్తయ్యాయి. 446 ఇల్లు వివిధ దశల్లో నిర్మాణాలు ఉన్నాయి. ప్రధానంగా ఇల్లు నిర్మాణం పూర్తి చెయ్యలేని ఎస్సి, ఎస్టీ, బిసి లకు ప్రస్తుత ప్రభుత్వం అదనపు సాయం అందించి ఆదుకోవాలని సంకల్పించింది.ఈ క్రమంలో ఎస్సి బిసిలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు అందుస్తున్నారు. మండల వ్యాపితంగా ఇప్పటివరకు 332 మందికి 48,37,500 రూపాయిలు మంజూరు కాగా 45,82,500 లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ పథకం మార్చి 13 నుంచి అమల్లోకి రాగా మే 31వతేదీ లోపు వర్తిస్తుందని ఉపయోగించు కోవాలని అధికారులు తెలిపారు. కాగా గృహనిర్మాణాలు చేపట్టి పూర్తి స్థాయిలో నిర్మాణం చేసుకోలేని పేదలు ఈ సదవకాశం వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఆదిశగా మండల స్థాయి అధికారులు ఇప్పటికే లబ్ధిదారులకు సూచనలు చేస్తున్నారు. ఈ అవకాశాన్ని బడుగు బలహీన వర్గాలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉందని గృహనిర్మాణ శాఖ ఏఈ వృద్ధి తెలిపారు.

భవిత కేంద్రంలో ఆటిజం అవగాహన దినోత్సవం

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: సూళ్లూరుపేట భవిత కేంద్రంలో ఆటిజం అవగాహన దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఐఈఆర్పీ వి టి భార్గవి ఆటిజం ఎందుకు వస్తుందో వివరించారు. అది వచ్చిన తర్వాత ఎలాంటి శిక్షణ తీసుకోవాలి? దానిని ఎలా నివారించాలి? అనే అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా డాక్టర్ జయచంద్ర తల్లి గర్భం దాల్చిన సమయంలో పోషకాహార లోపాలు ఉండడం వలన, ఎర్లీ ప్రెగ్నెన్సీ వలన, జన్యు లోపాల వలన ఆటిజం కండిషన్ వస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు ముఖ్యంగా ఇలాంటి పిల్లలు ఉన్నట్లయితే వారికి సరైన ఆహార నియమాలు పాటించాలన్నారు. మూడు సంవత్సరాల వయసు లోపల ఈ పిల్లల్ని గుర్తించి సరైన శిక్షణను అందించడం వలన వారిలో అభివృద్ధి తీసుకురావచ్చు అని చెప్పారు. తదుపరి ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇలాంటి పిల్లలకు తల్లి సహకారం చాలా ఎక్కువగా ఉండాలన్నారు. తల్లి అనుకుంటే ఇలాంటి ఆటిజం గల పిల్లల్ని మంచి స్థాయిలో నిలబెట్టగలుగుతుంది అన్నారు.... తల్లి కృషి వలనే ఆటిజం గల పిల్లవాడు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్స్ గా పని చేస్తున్నాడనీ, ఒలంపిక్స్ లో కూడా ఆటిజం పిల్లలు రాణిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాల పిల్లలు నృత్య ప్రదర్శనలు చేశారు. పిల్లలందరికీ పెన్సిల్స్, నోట్ బుక్స్, క్రయాన్ ప్యాకెట్స్ ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 శ్రీనివాసులు, ఐఈఆర్పీ ఎస్. సాయి సంధ్య, డాక్టర్ జై చంద్ర, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇ. శ్రీనివాసులు, పవన్ పాల్గొన్నారు.

పూతలపట్టు ప్రజలకు గమనిక

విశాలాంధ్ర-పూతలపట్టు: నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే బుధవారం నిర్వహించారు. చిత్తూరులోని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ మోహన్ కార్యాలయంలో బుధవారం రెండవ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకు వివరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్ద నుండి ఇంటి పట్టాలు మరియు రేషన్ కార్డులు పెన్షన్ల కొరకు వివిధ రకాలైన అర్జీలు స్వీకరించిన అర్జీలను పరిశీలించి మండల అధికారులతో మాట్లాడి త్వరలో పరిష్కరిస్తామని అన్నారు.

పిల్లల్లో పోషణ లోపం తగ్గించాలి

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత బాయి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పిల్లల్లో పోషణ లోపం తగ్గించాలని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత బాయి కోరారు. బుధవారం జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత భాయ్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ శ్రీకాళహస్తి పరిధిలోని రాచగున్నేరి గ్రామపంచాయతీ, ఊరందరు రోడ్డు అంగన్వాడి కేంద్రం సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు, వారి ఎత్తు బరువులు చూసి పోషణస్థితిని గుర్తించారు. పోషకాహారాన్ని పరిశీలించారు. తల్లి తండ్రులతో ఐసిడి సేవలు గురించి అడిగి తెలుసుకుని, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ వాసంతి, సిడిపిఓ శాంతి దుర్గ, సూపర్వైజర్లు, సర్పంచు రాజు గునేరి, గోవింద్ పంచాయతీ, మహిళలు, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. అనంతరం చిల్డ్రన్ హోమ్ బాలసదను సందర్శించి అక్కడ కార్యక్రమాలు, సేవలు పరిశీలించారు. పిల్లలతో ముచ్చటించారు. అందులో బాల సదన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాల వద్దు.. ప్రభుత్వ బడి ముద్దు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ప్రాథమిక పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మైమరిపించే విధంగా ప్రశాంత వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన జరుగుతున్నదని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రమణ్యం తల్లిదండ్రులకు తెలియజేశారు. మండలంలోని కనమనంబేడు గ్రామంలో బుధవారం ప్రాథమిక పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు తొట్టంబేటి కళ్యాణి విద్యాశాఖ అధికారి ఆవల మునిసుబ్రహ్మణ్యం లు గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు కుటుంబాలకు వెళ్లి ప్రైవేటు వద్దు ప్రభుత్వ పాఠశాలలో ముద్దు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పచ్చని చెట్లతో విద్యార్థులకు సులభమైన పద్ధతులు అర్థం చేసుకునే విధంగా గోడలపై వివిధ రకాల బొమ్మలను వేసి తద్వారా పాఠాలను బోధిస్తున్న ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారన్నారు. విద్యార్థులు మానసిక స్థితికి అనుగుణంగా అనేక రకాల బోధించే సామర్థ్యం కలిగిన ఉపాధ్యాయులు ఈ గ్రామ పాఠశాల పనిచేయడం తో ప్రతి ఏడాది విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నదన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయాలని తల్లిదండ్రులకు వివరించారు ప్రభుత్వ పాఠశాల చదవడం వల్ల కలిగే ప్రయోజనం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రైవేట్ పాఠశాల ఫీజులు భారంతో చితికిపోతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా విద్యను విద్యా సామాగ్రి అందిస్తూ ప్రావీణ్యం కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యతో ఉన్నత భవిష్యత్తు

విశ్వం పాలిటెక్నిక్, ఏ.పి.ఆర్.జె.సి. అవగాహన సదస్సుకు విశేష స్పందన

విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక వరదరాజనగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్లో నిర్వహించిన పాలిటెక్నిక్ మరియు ఏ.పి.ఆర్.జె.సి. నమూనా ప్రవేశ పరీక్ష మరియు అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది. ఈ అవగాహన సదస్సుకు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నట్లు విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వ నాథ రెడ్డి తెలియచేసారు.ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 2024 పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఫలితాల్లో విశ్వం విద్యార్థి సాహిత్ 120 మార్కులకు 118 మార్కులతో ప్రథమ ర్యాంకు,2024 ఏ.పీ.ఆర్.జే.సి. ఫలితాల్లో హేమ శ్రీ మరియు నిత్య శ్రీ కళ్యాణి లు రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకులను సొంతం చేసుకున్నారు అని తెలిపారు.పాలిటెక్నిక్ లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్, కంప్యూటర్ ఇంజనీరింగ్, మైనింగ్, కెమికల్, బయోమెడికల్, మెటలర్జీ, 3డి యానిమేషన్ అండ్ గ్రాఫిక్స్, పెట్రోలియం, టెక్స్టైల్,ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఇండస్ట్రీ ఇంటిగ్రేటెడ్),మెకానికల్ రిఫ్రిజిరేటర్ అండ్ ఎయిర్ కండిషనర్,డిజైన్ అండ్ ఫ్యాషన్ టెక్నాలజీ వంటి కోర్సులకు సాంకేతిక విద్యాశాఖ రూపకల్పన చేశారు అని, ఈ విద్య ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని,ఇరిగేషన్,పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్,రోడ్లు భవనాలు శాఖ,రైల్వే, బెల్, బి.యస్.ఎన్.ఎల్., ట్రాన్స్కో లాంటి ప్రభుత్వశాఖలలో మరియు కార్పొరేట్ సంస్థలలోను ఈ కోర్సు చదివిన వారికి ప్రాధాన్యత ఇస్తారు అని, ఈ పరీక్షలలో మెరుగైన ర్యాంకులు సాధించడం ద్వారా మంచి కళాశాలలో సీట్లు సాధించడంతో పాటు తమ ప్రతిభను కూడా పరీక్షించుకోవచ్చు అని తెలిపారు. పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష 30 ఏప్రిల్ 2025 న,ధరకాస్తులు సమర్పించడానికి చివరి తేదీ 15 ఏప్రిల్ 2025 అని, ఏ.పి.ఆర్. జె.సి. ఎంట్రన్స్ టెస్ట్ 25 ఏప్రిల్ 2025న, ధరకాస్తులు సమర్పించుటకు చివరి తేదీ 06 ఏప్రిల్ 2025 అని, ఈ ప్రవేశ పరీక్షలు మెరిట్ ఆధారంగానే విద్యార్థులను ఎంపిక చేస్తారు అని తెలిపారు.అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మంచి స్టడీ మెటీరియల్ అందించి ఉత్తమ ఫలితాలను సాధించ దానికి తమ విద్య సంస్థ కృషి చేస్తుందని తెలియ చేశారు.గత 35 సంవత్సరాలుగా సైనిక్ , నవోదయ, పాలిటెక్నిక్, ఏ.పి.ఆర్.జే.సీ. వంటి పోటీ పరీక్షల్లో జాతీయ మరియు రాష్ట్రస్థాయి లో ఉత్తమ ర్యాంకులను సాధిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష మరియు దరఖాస్తులకు సంబంధించి మరిని వివరాలకు 8688888802, 9399976999 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చునారు.

వెదురుకుప్పంలో చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: వేసవి పరిస్థితులు నేపథ్యంలో ప్రజల దాహార్తి తీర్చడానికి మండల కేంద్రంలో స్థానిక ఎస్సై వెంకట సుబ్బయ్య చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువై ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న క్రమంలో అక్కడక్కడ తాగునీరు ఏర్పాటు చేయడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి మరిన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు పెట్టాలని ఆదిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

స్మశానానికి నీరు, కరెంటు ఇవ్వండి మహాప్రభో

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట పరిధిలో తుమ్మూరు గ్రామానికి సంబంధించినటువంటి సన్నారెడ్డి రాజారెడ్డి మరియు అయన కుటుంబ సభ్యులు తమ సొంత నిధులు కోటి ముప్పై లక్ష రూపాయలు వెచ్చించి స్మశానాన్ని నిర్మించారు. ఆ స్మశానానికి కరెంటు పైపులైన్ ద్వారా నీరందించాలని పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు విన్నవించుకున్నారు. కానీ మున్సిపాలిటీ వారు ఏ మాత్రం పట్టించుకోని పాపాన పోలేదు, ఇదే విషయంపై సన్నారెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ సంవత్సరం నుండి మున్సిపల్ ఆఫీస్ చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా ఏమాత్రం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు మేము సొంత నిధులు కోటి 30 లక్షలు రూపాయలు వెచ్చించి స్మశానాన్ని నిర్మించుకుంటే కనీసం దానికి నీళ్లు, కరెంటు ఇవ్వలేని పరిస్థితుల్లో మున్సిపల్ శాఖ ఉండటం దురదృష్టకరం అని ఆయన వాపోయారు. నాయుడుపేట సుందరీకరణకు బడ్జెట్ సమావేశంలో లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. మనిషి జీవితంలో కష్టాలు, సుఖాలు, చూసి చివరి మజిలీగా అంతిమయాత్ర, ఖననం, దహనం జరిగే స్థలమే స్మశానం, అలాంటి స్మశానానికి నీళ్లు, కరెంటు, మున్సిపల్ శాఖ అందించలేకపోవడం దురదృష్టకరం. మా సొంత నిధులతో స్మశానం నిర్మించుకున్న నీటి సౌకర్యం లేక, కరెంటు సౌకర్యం లేక, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సొంత గ్రామానికి ఏదో చేయాలని తపనతో ముందుకు వస్తున్న నాలాంటి వాళ్లకు అధికారులు సపోర్టు సహకారం లేకపోవడంతో విసిగి వేసారి పోతున్నాము.లితుమ్మూరు గ్రామం ప్రజలు మున్సిపల్ ఆఫీస్ కి చెల్లిస్తున్న పన్నులు ఏమవుతున్నాయి. ఎందుకింత ఆలస్యం చేస్తున్నారు అంటూ ప్రశ్నిస్తున్నారు. భారీ ఎత్తున గ్రామస్తులు మున్సిపల్ ఆఫీసుకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలి.

జిల్లాలోనే పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అగ్రస్థానం

విశాలాంధ్ర-పలమనేరు: జిల్లాలోని 109 శాతంతో ప్రథమ స్థానంలో పలమనేరు, వ్యవసాయ మార్కెట్ కమిటీ నిలిచిందని పలమనేరు మార్కెట్ కమిటీ సెక్రటరీ వి.సంజీవ్ కుమార్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్కెటింగ్ శాఖ రూ :10.49 కోట్లు ఆదాయ లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించింది. గత ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీతో ముగిసింది. మార్కెటింగ్ శాఖ రూ 8.59 కోట్ల ఆదాయాన్ని సమకూర్చి 82 శాతం ఆదాయ లక్ష్యాన్ని సాధించినట్లు మార్కెటింగ్ శాఖ ఏ.డి పరమేశ్వరన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 10 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. పంట ఉత్పత్తుల నుంచి ఒక శాతం సెస్ తో పాటు గోదాములు, వాణిజ్య సముదాయముల నుంచి అద్దె రూపంలో కమిటీలకు ఆదాయం సమకూరుతుంది. పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ 109 శాతం ఆదాయాన్ని సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఇందులో పుంగనూరు 102 శాతం, కుప్పం 101 శాతం ఆదాయాన్ని సమకూర్చగా మిగిలిన కమిటీలు ఆదాయ లక్ష్యాలను సాధించలేక పోయాయి. మొదటి స్థానంలో నిలిచిన పలమనేరు మార్కెట్ కమిటీ సెక్రటరీ వి. సంజీవ్ కుమార్ తోపాటు ఏఎంసీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కృషితో ఇంతటి విజయాన్ని సాధించడం జరిగిందన్నారు.

ఆటిజం ఒక వ్యాధి కాదు నాడీ అభివృద్ధి స్థితి మాత్రమే

విశాలాంధ్ర-సత్యవేడు: ఆటిజం ఒక వ్యాధి కాదని,నాడీ అభివృద్ధి స్థితి మాత్రమే అని సత్యవేడు భవిత ఐఈఆర్టి దివ్యకుమారి అన్నారు.బుధవారం మండల పరిధిలోని నరసరాజుఅగ్రహారం ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఐఇఆర్టి దివ్యకుమారి మాట్లా డుతూ ఆటిజం ఉన్నవారు సంతృప్తికరమైన జీవితాలను గడపగల రన్నారు. ఆటిస్టిక్ వ్యక్తులలో కొందరు మాట్లాడితే మరికొందరు మౌఖికంగా ఉంటానన్నారు.ఇంకొందరు మేధో వైకల్యాలు ఉంటుంద న్నారు. ఆటిజం ఉన్న చాలా మంది వ్యక్తులు వారి జీవన నాణ్యతను ప్రభావితం చేసే ఇతర వైద్య,ప్రవర్తన, మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశాలు ఉందన్నారు. అయితే ఆటిజం జన్యుపరంగా బలంగా ఉంటుందన్నారు. పైగా ఆటిజంతో బాధపడుతున్న వ్యక్తి కుటుంబ సభ్యులకు కూడా ఆటిస్టిక్ లక్షణాలు ఎక్కువగా ఉంటుందని ఆమె చెప్పారు. తదనంతరం పలువురు ఆటిజం పిల్లలకు ఐఈఆర్టి వెంకటరత్నం బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు రజిని,ప్రత్యేక ప్రతిభావంతులు పాల్గొన్నారు.

సిసి రహదారి, డ్రైన్‌లు ప్రారంభం

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం , చిల్లకూరు మండలపరిధిలోని తోణుకుమాల గ్రామపంచాయతీ లోని తొణుకుమాల మరియు ఉడతావారి పార్లపల్లి గ్రామాలలో బుధవారం సిసి రహదారులను మరియు సిసి డ్రైన్లను రిబ్బను కట్ చేసి గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్, తెలుగుదేశం గూడూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు తానంకినానాజీ లు ప్రారంభించారు. సర్పంచ్ త్రివిక్రమ్ భూపతి, ఉప సర్పంచి అరిపినేటి విజయభాస్కర్, తోణుకుమాల టిడిపి నాయకులు మేకల కుమార్ లు మాట్లాడుతూ ఈ రోజు జరిగిన ప్రారంభోత్సవం మరియు అభివృద్ధి పనుల శంఖుస్థాపనలతో తొణుకుమాల గ్రామ పంచాయతీ లోని ప్రజలకు అభివృద్ధిని, ప్రజాపాలన ను కళ్ళకు కట్టినట్లు చూపించడం జరిగింది అని ప్రకటించారు. ఎలక్షన్ల సమయంలో రాజకీయాలు, పార్టీలు తదితరాలు ఉంటాయని మిగిలిన 5 సంవత్సరాల కాలంలో కేవలం అభివృద్ధి గురించి, గ్రామానికి చేయవలసిన పనులు , పేదలకు సంక్షేమ కార్యక్రమాలు, అంశాలపై తాము కలసికట్టుగా ఐకమత్యంగా ముందుకు పోతామన్నారు. మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ టిడిపి నాయకులు ఉచ్చూరు వెంకటేశ్వర్ల రెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి, మండల టీడీపీ నాయకులు, మహిళా నాయకులు లీలమ్మ, సుప్రజ, పద్మజ, మండల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమ విజయవంతం చేసారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రీవెన్స్ డే

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ. అనంతరం శాసనసభ్యురాలు మాట్లాడుతూ ఇకపై ప్రతి బుధవారం సూళ్లూరుపేట క్యాంప్ కార్యాలయం నందు గ్రీవెన్స్ డే నిర్వహించబడుతుందని, సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ అర్జీల రూపంలో అందించాలని వాటికి పరిష్కారం దిశగా తాము చర్యలు చేపడతామని తెలిపారు. పై కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, దొరవారిసత్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు పచ్చ మాధవ నాయుడు, సూళ్లూరుపేట పట్టణ ప్రధాన కార్యదర్శి ఎజీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ డీఈ విస్తృత పర్యటన

విశాలాంధ్ర-చౌడేపల్లి: గృహ నిర్మాణ శాఖ ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో బుధవారం విస్తృత పర్యటన హౌసింగ్ డిఇ స్వామి దాస్ ఆరు మండలాలు హౌసింగ్ ఏఈ లతో కలిసి లబ్ధిదారులతో కలిసి ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలకు ప్రభుత్వం వారు ఎస్సీ బీసీలకు 50 వేల రూపాయలు అదనంగా ఎస్టీలకు 75 వేల రూపాయలు అదనంగా మంజూరు చేశారని ప్రతి ఒక్క లబ్ధిదారుడు సద్వినియోగపరుచుకోవాలని డిఈ తెలిపారు. 2019-20 సంవత్సరం గాను మంజూరైన గృహాలను బేస్ మట్టం గోడలు కట్టి ఆపేసిన వారు పూర్తి చేయాలని ఆయన తెలిపారు 3139 గృహాలకు అదనంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారని లబ్ధిదారులు సద్వినేకం చేసుకొని బాత్రూములు కూడా నిర్మించుకోవాలని ఆయన చౌడేపల్లి మండలంలో 529 గృహాలకు తొందరగా పూర్తి చేయిస్తామని ఏఈ మనీ తెలిపారు గతంలో పేదల గృహాలకు ఒక లక్షా ఎనభై వేలు మాత్రమే మంజూరు అయిందని 2019 20 సంవత్సరము గాను గృహాలకు మాత్రమే అదనంగా ఆర్థిక సాయం అందిస్తున్నారని సద్వినియో గపరచుకొని గృహాలను పూర్తి చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ భూపతి సుహేల్ భాష తదితరులు పాల్గొన్నారు

పన్ను వసూళ్లో శ్రీకాళహస్తికి 79వ ర్యాంకు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆస్తి, ఖాళీ జాగా పన్ను వసూళ్లలో శ్రీకాళహస్తి రాష్ట్రవ్యాప్తంగా 79వ ర్యాంకు సాధించింది. పట్టణంలో సుమారు 20వేలమంది పన్ను వసూలుదారులు ఉన్నారు. ఏడాదికి రూ.9.23 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. ఈ ఏడాది మార్చి 31వ తేదీకి రూ.6.44 కోట్లు వసూలు చేసినట్టు అధికారులు తెలియజేశారు.

పశువుల నీటితొట్టికి భూమి పూజ

విశాలాంధ్ర-చిల్లకూరు: తొణుకుమాల గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం జరిగిన పశువుల నీటి తొట్టి భూమి పూజలో యంయల్ ఏ పాశం సునీల్ కుమార్, టీడీపీ ముఖ్య నాయకులు తానంకినానాజీ పాల్గొన్నారు. డ్వామా ఎపిడి వరప్రసాద్, యంపిడివో, పంచాయతీ రాజ్ ఎఇ ఇలియాజ్, ఎపివో గిరి, టిడిపి నాయకులు దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి, వేళ్ళపాళెం సర్పంచ్ రావుల వెంకటేశ్వర్లు, తిక్కవరం సర్పంచ్ ఓడూరు సత్యనారాయణ రెడ్డి, యువనేత పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి, చిన కట్టువపల్లి రాజశేఖర్ రెడ్డి, మాజి యంపిటిసి అన్నం మునిశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సూళ్లూరుపేట శాసనసభ్యు రాలు డాక్టర్ నెలవల విజయశ్రీని మర్యాదపూర్వకంగా కలిశారు. వారు తమ సమస్యలను వివరించారు. ముఖ్యంగా, ప్రమోషన్ ఛానల్ లేకపోవడం వల్ల ఎలాంటి వృద్ధి అవకాశాలు లభించక పోవడం, అలాగే ఇతర పనుల్లో వారిని నియమించడం వల్ల వారు తగిన విధంగా తమ సేవలు అందించలేకపోతున్నారని విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే, తానంకి లకు ఘనస్వాగతం

విశాలాంధ్ర-చిల్లకూరు: గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ మరియు గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం ముఖ్య నాయకులు తానంకి నానాజీలకు బుధవారం, ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన లకు విచ్చేసిన సందర్భంగా తొణుకుమాల సర్పంచ్ త్రివిక్రమ్ భూపతి, ఉపసర్పంచ్ అరిపినేటి విజయ భాస్కర్ మరియు తొణుకుమాల టీడీపీ నాయకులు మేకల కుమార్ తదితరులు ఘనస్వాగతం పలికారు.

పెన్షన్ డబ్బుతో సచివాలయ ఉద్యోగి పరార్

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని 25, 26 వార్డుల సచివాలయంలో పనిచేస్తున్న ప్లానింగ్ సెక్రటరీ పెన్షన్ డబ్బులతో పరారయ్యాడు. ప్లానింగ్ సెక్రటరీ తమ పరిధిలోని వార్డుల్లో పెన్షన్ లబ్ధిదారులకు సంబంధించి రూ.2.35 లక్షలను బ్యాంకు నుంచి డ్రా చేసి ఉడాయించాడు. అయితే ఒకటో తేదీ పెన్షన్లు అవార్డుల్లో పంపిణీ కాకపోవడంతో ఈ విషయాన్ని లబ్ధిదారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అయితే ప్లానింగ్ సెక్రటరీ సెల్ స్విచ్ ఆఫ్ కావడం, ఒకటో తేదీ రాత్రి వరకు అతని జాడ లేకపోవడంతో తదితరులు ప్లానింగ్ సెక్రటరీ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో ప్లానింగ్ సెక్రటరీ డబ్బుతో పరారైనట్లు అధికారులు గుర్తించి, తదుపరి అవార్డుల్లో పెన్షన్ల పంపిణీకి చర్యలు చేపట్టారు. అతనిపై పోలీస్ కేసు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. నగర మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 40 ఫిర్యాదులు అందాయి. వీటిని సంబంధిత శాఖల అధికారులకు పంపారు. పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రతి సమస్యపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరించాలని, సంబంధిత నివేదికలను సకాలంలో సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, డీటీ నరేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇందులో భాగంగానే పార్టీ కార్యకర్తల కోసం. ప్రజాదర్బార్ లో తెదేపా చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షులు, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. కార్యకర్తల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దూరవిద్య పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఉపకులపతి

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు దూరవిద్య విభాగం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలను వర్సిటీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల నందు 53 కేంద్రాలలో నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు పుత్తూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. దూరవిద్య విభాగ పరీక్షలను పరిశీలించి ఆయన పరీక్ష కేంద్రంలో కనీస వసతులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు అనేక అడ్డంకులు ఎదురైనా విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యయ ప్రయాసలకు ఓర్చి ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు, యుజిసి - డెబ్ నిబంధనలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

నిరుపయోగ నూతన అంబులెన్స్‌లను విద్యార్థుల అత్యవసరాల కోసం వినియోగించండి జి.ఎన్.ఎస్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: నూతన అంబులెన్స్ లను విద్యార్థుల అత్యవసరాల కోసం వినియోగించండని గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శివ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్వి యూనివర్సిటీ ఇంచార్జ్ విసి ఆచార్య అప్పారావుని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్వీ యూనివర్సిటీ విద్యార్థులు, ఉద్యోగుల అనారోగ్య అత్యవసరాల, సంక్షేమం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్వీయు బ్రాంచ్ వారు 30 లక్షల వ్యయంతో నూతన అంబులెన్స్ ను విరాళంగా అందించారు. అయితే యూనివర్సిటీ విద్యార్థులు, ఉద్యోగులకు గాని అత్యవసర పరిస్థితుల్లో వాటిని వినియోగించుకు పోవడం ఆటోలోనే ఇబ్బందులు పడుతూ ఆసుపత్రి వెళ్ళవలసి వస్తుందని, కొత్త అంబులెన్సులు అందుబాటులో వచ్చి నాలుగు నెలలు అవుతున్న కూడా వాటిని వినియోగించక పోవడం చాలా దారుణమని, కాలం చెల్లిన వాహనాన్ని అత్యవసర పరిస్థితుల్లో వినియోగిస్తున్నారని వాపోయారు. గత వారంలో యూనివర్సిటీ ఉద్యోగి చనిపోతే వారి స్వస్థలం కడప జిల్లా దూర ప్రాంతం అయినప్పటికీ కాలం చెల్లిన వాహనాన్ని మృతదేహాన్ని పంపించారు. విద్యార్థుల సంక్షేమం కోసం విరాళంగా ఇచ్చినటువంటి అంబులెన్స్ ను నిరుపయోగంగా కాకుండా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నవ సమాజ్ నాయకులు చంద్రనాయక్, బాలు నాయక్, దిలీప్, వెంకటాద్రి పాల్గొన్నారు.

భవిత కేంద్ర విద్యార్థి ప్రతిభ

కలెక్టర్ సొంత నిధులతో బ్యాటరీ మోటార్ సైకిల్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి అర్బన్, మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల భవిత కేంద్రం నందు వడ్డమూడి రమేష్ సెరిబ్రల్ పాలసీ విద్యార్థి విభిన్న ప్రతిభావంతులు అయి ఉన్నప్పటికీ నాలుగో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సమగ్ర శిక్ష తిరుపతి సహకారంతో చదువుతూ రాష్ట్రంలో క్విజ్ కాంపిటీషన్లో హైదరాబాద్ ప్రిలిమ్స్ నందు 10వేల రూపాయలు నగదు బహుమతి పొంది, అదే విధంగా బెంగుళూరులో జరిగిన జాతీయస్థాయి పోటీలలో మొదటి బహుమతి పొంది తిరుపతి జిల్లాకు ఆదర్శంగా నిలిచారు. సదరు విద్యార్థిని అభినందిస్తూ గతంలో కలెక్టర్ ప్రకటించిన విధంగా తన సొంత నిధుల నుండి రూ.50,000 విలువ కలిగిన బ్యాటరీ మోటార్ సైకిల్ ను బుధవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా విద్యాశాఖ అధికారి కెవిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో పాస్టర్ల నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-చిత్తూరు: పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి పై దర్యాప్తు వేగవంతం చేయాలని. రాష్ట్రంలో పాస్టర్లకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చిత్తూర్ నగరంలో పాస్టర్లు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని. ఇటీవల రాష్ట్రంలో పాస్టర్ల పైన దాడులు కొనసాగుతున్నాయని వీటిని నియంత్రించాలని, పగడాల ప్రవీణ్ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఇద్దరు అరెస్ట్ రిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: వడమల పేట తిరుపతి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి నాగమల్లేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు మరియు -అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వాసుదేవచౌదరి సూచనల మేరకు, ఏప్రిల్ నెల 02 వ తేదీ ఉదయం వడమాలపేట (గ్రామం మరియు మండలం) లోని మహాలక్ష్మమ్మ దేవాలయం.సమీపంలో గల గుంటకట్ట వీధి లోని కె. వల్లెమ్మ నివసించుచున్న డోర్ నెం.5-65 గల ఇంటి యందుపుత్తూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సి మరియు ఈ ఎస్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా దాడులు నిర్వహించివడమాలపేట గుంట కట్ట వీధికి చెందినా వల్లమ్మ మరియు తన కుమారుడు ఢిల్లీ ప్రసాద్ అను ఇద్దరినీఅరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 9,600/- రూపాయల విలువైన 700 గ్రాముల గంజాయి ని మరియు గంజాయి లావాదేవీలు జరిపిన ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీన పరచుకుని, పై ఇద్దరు వ్యక్తులపై ఎన్.డి.పి.ఎస్ చట్టం క్రింద క్రైం నెంబర్.35/2025 లో పుత్తూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు కేసు నమోదుచేసి తదుపరి విచారణ నిమిత్తం వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడమైనది.గంజాయి స్వాధీనపరచుకున్న పై ఇద్దరిలో వల్లెమ్మ అను వ్యక్తి మీద గతంలో 2016-17 వ సంవత్సరం ఇదే తరహా గంజాయికేసులో అరెస్ట్ కాబడి ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించడంతో పాటు పది వేల రూపాయల జరిమానా.విధించబడినది ఈ సందర్భంగా పుత్తూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనాగంజాయి అమ్మకాలు, సరఫరా మరియు

రవాణా గురించిన సమాచారాన్ని స్టేట్ కమాండ్ కంట్రోల్‌నెంబర్ 14405 నకు లేదా 9440902545 అను ఫోన్ నెంబరుకు సమాచారాన్ని అందించిన యెడలనేరస్థులపై కఠిన చర్యలు తీసుకొనబడునని మరియు గంజాయి నేరమునకు పాల్పడినవారు ఎవరైనా ఎన్‌డిపిఎస్ చట్టము ద్వారా శిక్షార్హులవుతారని, అంతేగాక గంజాయిని సేవించడంచలన మానవ నాడీ వ్యవస్థ దెబ్బ తిని తీవ్రంగా అనారోగ్యం పాలవుతారు, ఇందులకు ప్రజలు అప్రమత్తంగా ఉండి గంజాయి సేవనం మానేయాలని, ఎవరూ బానిసలు కాకుండా ఉండాలని, ప్రజారోగ్యం దృష్ట్యా పుత్తూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సి.మురళి మోహన్ పాత్రికేయుల ద్వారా తెలిపారు. దాడుల్లో పాల్గొన్నవారు ఎస్సైలు శివ ప్రసాద్, స్వామినాథన్, హెడ్ కానిస్టేబుళ్లు రవి, చంద్ర శేఖర్, కానిస్టేబుళ్లు మునిరెడ్డి, దేవిడ్, చిరంజీవి, మెహతాబ్ మరియు హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విలేఖరి అవార్డు అందుకున్న బురగ సిద్దయ్య

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : ప్రజా టీవీ తెలుగు యాజమాన్యం ప్రతి సంవత్సరం విలేఖరి వృత్తిలో ప్రతిభ కనబరిచిన కొంతమంది పాత్రికేయులకు, నియోజకవర్గ ఇన్చార్జి లకు ఇతర టీవీ ఛానల్ లలో పనిచేసే విలేకరులను గుర్తించి వారికి ప్రజా టీవీ తరఫున బెస్ట్ విలేకర్ల అవార్డులను యాజమాన్యం బుధవారం అందజేశారు. వీరిలో సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన బూరగ సిద్దయ్యకు ప్రజా టీవీ యాజమాన్యం శాలువాలతో సత్కరించి అవార్డును అందజేశారు వీరికి నియోజకవర్గంలోని విలేకరులు అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయులు,, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఎస్. చిరంజీవి మాట్లాడుతూ కరోనా సమయంలో మరణించిన ఉపాధ్యాయుల, ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు ఇవ్వనందున ఆ కుటుంబాల రోడ్డున పడ్డాయని ఖాళీలు లేవనే పేరుతో కాలయాపన చేయడం సరికాదని, వెంటనే కలెక్టర్ పూల్ లో వారికి కారుణ్య నియామకాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. 12వ వేతన సవరణ కాలం ఇప్పటికే 21 నెలలు గడిచిపోయిన కనీసం కమిషన్ ను కూడా ఏర్పాటు చేయలేదని వెంటనే కమిషన్ ను ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపియస్ ను రద్దు చేసి పాతపెన్షన్ విధానం అమలు చేయాలని లక్షలాది ఉద్యోగుల ఉపాధ్యాయుల ఆకాంక్ష అని,కాని పాలక వర్గాలు ఆదిశగా అడుగులు వేయడం లేదని అన్నారు. జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ ఎస్.సురేష్ మాట్లాడుతూ ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలు చేయనందున ఉపాధ్యాయులకు డిప్యూటీ డిఈఓ, డైట్ ప్రిన్సిపాల్, డీఈవో పోస్టులు అందని ద్రాక్ష లా మిగిలిపోయాయని వెంటనే జీవో నం 73,74 ,75 అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా సెక్రెటరీ జనరల్ వెంకట్రావ్ మాట్లాడుతూ సరెండర్ లీవ్ బకాయిలను,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను,డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిహెచ్ రమేష్ ఉపాధ్యాయుని సంపాదకులు గాజుల నాగేశ్వరరావు కోఛైర్మన్ .. శేఖర్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ లు. డి రామచంద్రయ్య బి మురళీ కృష్ణ ఏ.జగన్నాథం, కార్యదర్శులు. రమేష్ బి. బాలసుబ్రమణ్యం పి.విశ్వనాథ్ కే. మల్లికార్జున కోశాధికారి. లక్ష్మయ్య కార్యవర్గ సభ్యులు, వివిధ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన సెల్ ఫోన్లు అందించాలి



విశాలాంధ్ర-పలమనేరు : రాష్ట్ర వ్యాప్తంగా ఐసిడిఎస్ ఆధ్వ ర్యంలో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లకు నాణ్యమైన సెల్ ఫోన్లు అందించాలని ఫోరం ఫర్ అంగన్వాడి యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అందులో భాగంగా బుధవారం పలమనేర్ పట్టణంలోని జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు చిలకమ్మ అధ్యక్షతన ఈ విషయంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సరస్వతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా నిర్వహిస్తున్న పోషన్ ట్రాక్ యాప్, మరియు బాల సంజీవిని యాప్, టి హెచ్ ఆర్, పసి పిల్లలు, గర్భిణీ ,బాలింతలు, మొదలగు నమోదు రిపోర్టులను గతంలో అందించిన నాణ్యతలేని సెల్ ఫోన్లు ద్వారా ప్రభుత్వాలకు సర్వే చేసిన రిపోర్టులను పోతున్నామన్నారు. ఇంత పని భారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోపినా ఓర్పు సహనంతో భరించి భయంతో నానా తంటాల పడి రిపోర్టులు పంపుతున్నా ప్రభుత్వాలు కనికరం లేకపోవడం బాధాకరమన్నారు.కష్టపడి పనిచేసే అంగన్వాడి వర్కర్లకు 11,500, హెల్పర్లు మినీ లకు 7000 రూపాయలు గౌరవ వేతనం గా చెల్లించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. నాగరత్న, రెడ్డమ్మ మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి యాప్ లన్నీ ఒకే యాప్ గా మార్చాలన్నారు.

"మీ ఎమ్మెల్యేగా మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటా.."

"ప్రతి సమస్యను పరిష్కరించేలా పని చేస్తా.."

గ్రీవెన్స్ డేలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

విశాలాంధ్ర - చిత్తూరు: పూతలపట్టు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందనను లభించింది. బుధవారం చిత్తూరులోని లక్ష్మీనగర్ కాలనీలోని "పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్" కార్యాలయంలో నిర్వహించి గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన ప్రజల సమస్యలను నేరుగా విని, సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యేకి తెలియజేశారు. ప్రతి ఒక్కరి వినతిని ఓపికగా ఆలకించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించగా, మరికొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించి, తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో మొత్తం 200లకు పైగా విన్నతులు అందాయి. ఇందులో ప్రధానంగా భూ సమస్యలు, యువత ఉద్యోగ అవకాశాలు, శ్మశాన స్థలానికి దారి తదితర సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ.. "ప్రజల సమస్యలే నా సమస్యగా భావించి ప్రతి ఒక్క సమస్య పరిష్కరించేలా పని చేస్తానని తెలిపారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకోవడమే ప్రజా ప్రతినిధిగా తన మొదటి భాధ్యత అని అన్నారు. గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువై, వారి సమస్యలు నేరుగా పరిష్కరించే భాగ్యం దక్కిందని ఆయన పేర్కొన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో నుండి ఎన్నో సమస్యలతో మా వద్దకు వచ్చిన వారి కష్టం వినడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతుందా లేదా అనేది ఆరా తీస్తున్నట్లు వివరించారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలనేది లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, ప్రజా సమస్యలపై అధికారులు బాధ్యతగా వ్యవహరించి సత్వర పరిష్కారాలు చూపే విధంగా పని చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. నా నియోజకవర్గ ప్రజలు ఎటువంటి సమస్యలతో బాధపడకుండా చూడడం నా ప్రథమ కర్తవ్యం" అని చెప్పిన ఆయన. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నేను నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారు నన్ను నేరుగా సంప్రదించి వారి సమ స్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు న్యాయం చేయడంలో ఎవరికీ వత్తాసు పలికేది లేదని పూతల పట్టు శాసనసభ్యులు మురళీ మోహన్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, బంగారు పాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, తవణంపల్లె మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, ఐరాల మండల అధ్యక్షులు గిరిధర్ బాబు, చిత్తూరు జిల్లా పార్లమెంటు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, యాదమరి మండల ప్రధాన కార్యదర్శి వెంక రబ్బీ, బంగారుపాళ్యం ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, బంగారుపాళ్యం క్లస్టర్ ఇంఛార్జ్ ఎన్.పి.ధరణీ నాయుడు, నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల ధర్నా

విశాలాంధ్ర - చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్సిని ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ . విద్యారంగంలో పాఠశాల విద్యను విధ్వంసం చేసిన జిఓ నెంబర్117ను రద్దు చేయాలని డిమాండ్ ఉపాధ్యాయుల నుండి ఉవ్వెత్తున వస్తోందన్నారు. సంబంధిత జిఓను రద్దు చేసేందుకు రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అంగీకరించడం హర్షణీయమన్నారు. అయితే జిఓ నెంబర్ 117 అమలుకు ముందు ఉన్న తెలుగు మీడియం, మైనర్ మీడియంలను పునరుద్దరించుటకు ఈ ప్రభుత్వం అంగీకరించకపోవడం బాధాకరమన్నారు. నూతన జాతీయ విద్యా విధానంలో సైతం స్థానిక భాషలో బోధన చేయాలని సూచించినా, తెలుగు భాష ఆత్మాభిమానం పునాదిగా ఏర్పడిన ప్రభుత్వం సైతం తెలుగు మీడియం రద్దుకు కంకణం కట్టుకోవడం ఆందోళనకరమైన విషయంగా అభివర్ణించారు. రాష్ట్ర నేతలు గంటా మోహన్, జీవీ రమణలు మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎస్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ద్వారా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్సికి కమీషన్ ను వెంటనే నియమించాలని, అప్పటిలోగా 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలన్నారు. అనంతరం జిల్లా రెవిన్యూ అధికారి మోహన్ కుమార్కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘం నేతలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతలు అరెస్టు.. 5 కె.జీ గంజాయి స్వాధీనం

గూడూరు-విశాలాంధ్ర : గూడూరు రెండో పరిధిలోని గాంధీనగర్ సమీపంలో గం జాయి విక్రయదారులు ను అరెస్టు చేసిన సంఘటన చోటుచేసుకుంది. బుధవారం గూడూరు రెండో పట్టణ పోలీసు స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో పట్టణ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ గూడూరు రెండో పట్టణ పరిధిలోని గాంధీ నగర్ ప్రాంతానికి చెందిన సునీల్, అవినాష్లు కలిసి గంజాయిని విక్రయిస్తున్నారు అన్నారు. సమాచారం మేరకు 5 కె.జీల గంజాయిని తీసుకొని సునీల్ అనే వ్యక్తి గాంధీనగర్ లోని సమాధుల తోట వద్ద విక్రయించేందుకు ఉండగా రాబడిన సమాచారం మేరకు అతన్ని పట్టుకుని అరెస్టు చేశామన్నారు. గంజాయితో పాటు స్కూటీని స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రెండో పట్టణ ఎస్. ఐ సుబ్రమణ్యం రాజు , సిబ్బంది పాల్గొన్నారు.

రూ.3.43 కోట్ల అభివృద్ధి పనులు:ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

విశాలాంధ్ర-చిల్లకూరు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం లో కేవలం పదినెలల కాల వ్యవధిలో తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలంలో 3 కోట్ల 43 లక్షల 44 వేల అభివృద్ధి పనులు జరిగాయి, జరుగుతున్నాయని యంయల్ ఏ పాశం సునీల్ కుమార్ బుధవారం తోణుకుమాల గ్రామంలో జరిగిన బహిరంగ సభలో తెలిపారు. అభివృద్ధి అంటే చంద్రబాబు నాయుడు అని చంద్రబాబు అంటేనే అభివృద్ధి అని కరతాళ ధ్వనుల నడుమ ప్రకటించారు. తాను ఓడినా లేక గెలిచినా , అధికారంలో ఉన్నప్పుడు అధికారానికి దూరంగా ఉన్న సమయంలో అయినా ప్రజలతో ప్రజల మధ్య ఉంటానని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల సహకారం,మద్దతు తో గూడూరు నియోజకవర్గంలో పేదల సంక్షేమం మరియు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు పోతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు తానంకి నానాజీ, నాయకులు వెంకటేశ్వ రెడ్డి, నేలటూరు చిరంజీవి, మందపాటి లింగారెడ్డి, చేడిమాల సరుపూరు నాగేశ్వరరావు నాయుడు, రాజశేఖర్ రెడ్డి, పొనక వేణు గోపాల్ రెడ్డి, పెజ్జాయి ప్రవీణ్ రెడ్డి, ఆవుల ప్రభాకర్, వల్లిపేడు నందకుమార్ , కమ్మవారిపాళెం నాయుడు, మోమిడి వెంకట క్రిష్ణయ్య, మహిళా నాయకులు లీలమ్మ, సుప్రజ, చెరుకూరి పద్మజ ప్రజలు , అధికారులు, సర్పంచ్ లు ఓడూరు సత్యనారాయణ రెడ్డి, రావుల వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ భూపతి , ఉప సర్పంచ్ విజయకుమార్, టీడీపీ నాయకులు మెకల కుమార్ పాల్గొన్నారు.

విక్టరీ బోర్డింగ్ స్కూల్ లో అన్నదానం కార్యక్రమం

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం టీడీపీ మున్సిపల్ ట్రెసరర, ఆర్యవైశ్య నాయకుడు కె ఎస్ . గిరిధర బాబు నాన్న 3వ వర్ధంతి దినం సందర్భంగా విక్టరీ బోర్డింగ్ స్కూల్ నందు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. నోటుపుస్తకాలు, పెన్నులు ను విద్యార్థులకు ప్రధానంచేసారు. బధిర పాఠశాలలోని విద్యార్థులకు అందరికీ దుస్తులను అందజేసినట్లు కుప్పం టీడీపీ మున్సిపల్ ట్రెసరర, ఆర్యవైశ్య నాయకుడు కె.ఎస్ . గిరిధారబాబు తెలిపారు. ఈ కార్యక్రమం లో కుటుంబసభ్యులు, విక్టరీ బోర్డింగ్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ చర్యలు

ప్రమాదం జరిగినప్పుడు అధికారులు స్పందించాలి

జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్ : జిల్లాలో ప్రమాదకర రసాయన ఉత్పత్తులు తయారు చేసే పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తిరుపతి కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు ఫ్యాక్టరీలల్లో అకస్మికంగా జరిగేప్రమాదాల సంక్షోభ నివారణ చర్యలపై డెప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి.రామకృష్ణారెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ సుధాకర్ రావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ జె.రమణయ్య, శ్రీ కాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదకర రసాయన ఉత్పత్తుల పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఆకస్మికంగా ఫ్యాక్టరీలల్లో ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా వుండాలని, త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్ లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు స్పందించేలా వుండాలని తెలిపారు. కర్మాగారములలో ప్రమాదాలు జరగకుండా చూడవలసిన భాధ్యత సంబంధిత యాజమాన్యంపైనే ఉంటుందన్నారు. ఫ్యాక్టరీల్లో సంబంధిత అధికారుల సమక్షంలో మాక్ డ్రిల్ నిర్వహించాలని చెప్పారు. జిల్లా యొక్క ఆఫ్సైట్ అత్యవసర ప్రణాళికను నిపుణుల సహాయంతో సిద్ధం చేయమని సంబంధిత అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అత్యంత ప్రమాదకర కర్మాగారముల ప్రతినిధులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని బుధవారం పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి స్వామీజీ దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆయనకు స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ

విశాలాంధ్ర-సత్యవేడు: వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా పలువురు రైతులకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రాయితీ ధరలపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. బుధవారం మండల పరిధిలోని మదనంబేడు శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో చంద్రశేఖర్, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పరమశివం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆఫ్ కేజీ వీల్స్ వ్యవసాయ పనిముట్లను ముగ్గురు రైతులకు రాయితీ ధరలపై ఎమ్మెల్యే ఆదిమూలం అందించారు.దీని పూర్తి ద్వారా 20 వేల రూపాయలు కాగా సబ్సిడీ పోను రైతులకు 12,500 రూపాయలకు అందించడం జరిగింది. అలాగే మండలంలో 14 స్ప్రింగ్ మడకలను 14 మంది రైతులకు సబ్సిడీ పోను 20వేల 145 రూపాయలకు, లెవలింగ్ బ్లేడ్లు, వీలర్స్, మెద్దు మడకలు తదితర వ్యవసాయ పనిముట్లను కూడా రాయితీ ధరపై రైతులకు పంపిణీ చేయడం జరిగింది. దీంతో పాటు తైవాన్ స్ప్రేర్స్ కూడా రైతులకు రాయతి ధరపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ గత ఐదేళ్లలో రైతన్నల సంక్షేమాన్ని అప్పటి ప్రభుత్వం విస్మరించిందన్నారు. కనీసం రైతులు అవసరమైన వ్యవసాయ పనిముట్లు కూడా సబ్సిడీ ధరలపై ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఏవో మురళి, వ్యవసాయ అసిస్టెంట్లు రుద్రయ్య, టిడిపి నాయకులు శశిమోహన్ నాయుడు, మురళి (కోళ్ల చిన్న), ప్రభాకర్ రెడ్డి, సుబ్రమణ్యం రాజు, ఆనందన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో సినీ సంగీత దర్శకుడు కోటి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని బుధవారం సినీ సంగీత దర్శకుడు కోటి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆయనను ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై శ్రీ కోదండరాముడి కటాక్షం



విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి శ్రీ కోదండ రామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు బుధవారం ఉదయం 8 గంటలకు స్వామి వారు సూర్యప్రభ వాహనం పై దేదీప్యమానంగా ప్రకాశించారు. ఆలయ నాలుగు మాడ వీధుల్లో వాహనసేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సూర్యుడు తేజోనిధి. సకలరోగ నివారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటివల్ల పెరిగే సస్యాలు, చంద్రుడు, అతని వల్ల పెరిగే ఔషధాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయి. అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఏప్రిల్ 3న రథోత్సవంశ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో 8వ రోజైన గురువారం రథోత్సవం వైభవంగా జరుగనుంది. ఉదయం 5.15 గంటలకు మీన లగ్నంలో స్వామివారు రథారోహణం చేస్తారు. ఉదయం 9.15 గంటలకు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

అపాచీ పరిశ్రమ మహిళలకు ఓ వరం

నెలవల విజయ్ శ్రీ

విశాలాంధ్ర-తడ: మండల పరిధిలోని అపాచీ పరిశ్రమను బుధవారం సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ పరిశీలించారు. అపాచీ పరిశ్రమలోని పలు సెక్షన్ లను పరిశీలించిన ఎమ్మెల్యే విజయశ్రీ అపాచీ పరిశ్రమ మన సూళ్లూరుపేట నియోజకవర్గంలో స్థాపించడం మహిళలకు ఓ వరం లాంటిదని ఈ పరిశ్రమలో మహిళలు అధిక సంఖ్యలో ఉపాధి పొందుతూ తమ జీవన సౌలభ్యాన్ని పెంపొందించ చుకుంటు న్నారని అన్నారు పరిశ్రమ జీఎం ముత్తు పి ఆర్ ఓ మోహన్ పరిశ్రమలో పనిచేస్తున్న మహిళా కార్మికుల కోసం యాజమాన్యం తీసుకుంటున్న జాగ్రత్తలు కార్మికుల పిల్లల కోసం ఏర్పాటుచేసిన సంరక్షణ కేంద్రాన్ని నిర్వహణ గురించి వివరించారు. పిల్లల సంరక్షణ కొరకు పరిశ్రమ యాజమాన్యం తీసుకుంటున్న చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, పూడి సెల్వం, పచ్చ మాధవి నాయుడు టీకే శ్రీనివాసన్, ఏజీ కిషోర్, జనార్దన్ రెడ్డి బొమ్మన ఏకాంబరం, కాదలూరు చంద్రయ్య, చెంచు రామయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కారానికే ప్రజా వేదిక

- ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగర్ మండలం కేంద్రంలో సమస్యలను పరిష్కార వేదిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. బుధవారం వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేదిక సభలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని మండల శాఖ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు ఎవ్వరు అధికారులతో లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని మీ సమస్యను అధికా రులు త్వరగా పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రజా వేదిక సభలో ఎక్కువగా రెవిన్యూ, విద్యుత్, పింఛన్లపై వినతులు వచ్చాయన్నారు. అంతకుముందు తాహసిల్దార్ నాగరాజు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ.చంద్రమౌళి, తహసీల్దార్ నాగరాజు, ఉపాధి ఏపీవో కిరణ్ కుమార్, నాగరత్నమ్మ పశువైద్యాధికారి హరికుమార్ విద్యుత్ ఏడిఈ చంద్రబాబు, ఎఈ రామ్మూర్తి, టిడిపి నాయకులు చెంగల్రాయల్ యాదవ్, జనార్దన్ రాజు, రవి యాదవ్,వాసుదేవరెడ్డి, శ్రీనివాసులు, బిజెపి నాయకులు రాజేంద్ర, నడింపల్లి యువరాజు, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

నగరంలో భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చర్యలు చేపట్టండి

కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: నగరంలో ఎక్కడా భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్, డి.ఆర్.మహల్ రోడ్డు, హరేరామ హరే కృష్ణ మార్గం, న్యూ బాలాజి కాలనీలోని ట్రాన్సఫర్ స్టేషన్, అన్నా క్యాంటీన్ ను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు చోట్ల భవన నిర్మాణ వ్యర్థాలు ఉంటున్నాయని వాటిని వెంటనే శుభ్రం చేయించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో స్వీపింగ్, చెత్త కుప్పల తొలగింపు ప్రతి రోజూ చేయాలని అన్నారు. గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద ఏర్పాటు చేసిన చెత్త నిర్వహణ పాయింట్ లాగే అపార్ట్మెంట్ ల వద్ద చేసేలా చూడాలని, ఇస్కాన్ వంటశాల వద్ద తడి చెత్త తో గ్యాస్ ఉత్పత్తి చేస్తున్న విధంగా హెటల్స్ వారు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అన్నా క్యాంటీన్ ను శుభ్రంగా ఉంచుకోవాలని, సరైన వేళల్లో ఆహార పదార్థాలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మహేష్, రమణ, మధుబాబు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.